# ఒకటో తారీఖు

శ్రీ జి. వి. జి. కృష్ణ

"ఏమిటోయ్ విశ్వం!...పోయిన నెలదీ, ఈ నెలదీ క్లబ్ చందా ఇంకా ఇవ్వలేదే నువ్వు" అని తోటి ఉద్యోగి పరమానందం పల్కరించేసరికి, అంతవరకూ ఫైలుకు అంటుకొనిపోయి వున్నవాడల్లా తెప్పరిల్లి, మళ్ళీ ఈ లోకానికొచ్చి పడి "ఎక్కడా!...జీతం డబ్బులురానిదే!"అని పరమానందం కళ్ళల్లోకి జాలిగా చూశాడు.

"ఏంటీ!...నువ్వింకా జీతం తెచ్చుకోలేదేమిటీ?... ఇస్తున్నారోయ్... పద... చప్పునపోయి తెచ్చుకో" అని పరమానందం చెప్పేవరకూ, ఆ సంతోష సమాచారం చెవిలో పడ్డందుకు, ఒక్క క్షణం కాలం కుర్చీమీద అలాగే మూర్ఛిల్లిపోతే బాగుండు ననిపించింది విశ్వానికి.

ఊరడిల్లి లేచి వెళ్ళి జీతం రాళ్ళు తెచ్చుకొని తన కుర్చీలో కూర్చొని లెక్క పెట్టుకొంటున్నాడు విశ్వం.

"జీతం పుచ్చుకున్నా రేమిటి!... ఇప్పుడే ఇంటి బాడుగ ఇచ్చేస్తారా" అంటూ లేని నవ్వును తెచ్చుకొని విశ్వం టేబిల్ దగ్గర కొచ్చాడు వినాయకరావ్. తోటి ఉద్యోగి ఇంట్లో కాపురముంటే ఇదొక అవస్థ. మారు మాటాడక రెండు పది రూపాయల నోట్లను అతని చేతిలో పెట్టి, రసీదు పుచ్చుకొని ఒకపీడ విరగడ చేసుకున్నాడు విశ్వం.

"ఏంటి విశ్వం! నువ్వు కూడా అలా బెల్లం కొట్టిన రాయిమల్లే, చెవిలో వేసుకోకుంటే, పాపం...అరడజను బిడ్డలు గలవాడు. వాడి గతి ఏమైపోవాలి" అంటూ హెడ్ క్లర్కు—కూర్చున్న చోటినించే విశ్వంతో అన్నాడు.

అసలు సంగతేవిటో సరిగ్గా అర్థమయి చావక, కాస్సేపు తికమకలు పడ్డాక "ఏంటండీ!" అని క్వశ్చను మార్కు మొహంతో ప్రశ్నించాడు విశ్వం.

"ఇంతకీ నీకు తెలీదేమిటే - మన ప్యూను సుబ్బరాముడు, ఆఫీసు సైకిల్ పోగొట్టుకున్న సంగతి?" అని అడిగాడు హెడ్ క్లర్కు.

తెలీదన్నట్లు శిరఃకంపనం చేశాడు విశ్వం.

"మొన్న మధ్యాహ్నం ఆ దరిద్రుడు బేంకుకు వెళ్ళినప్పుడు, సైకిల్ బయటనే పెట్టి లోపలికి వెళ్ళాడట. పనంతా ముగిశాక బయటికొచ్చిచూస్తే అక్కడ సైకిల్ లేదు—ఎవరో కొట్టేశారు. వీడే దాన్నెక్కడో అమ్మేసి ఈ ఎత్తు వేసివుంటాడని మన బాస్ అంటున్నాడు. పైగా వాడిమీద రిపోర్టు కూడా ఇవ్వమంటున్నాడు. పాపం, సుబ్బరాముడు అలాటి వాడు కాదు... నేనీ ఆఫీసులో అడుగెట్టినప్పట్నించి వాడ్ని బాగా యెరుగుదును. అంచేత మన మందరమూ తలా కొంత చందా వేసుకొని ఏదో ఒహాటి చేయకపోతే వాడి సంసారంమీద రాయి పడుతుంది. ఇంతవరకూ సీతాపతిరావ్ గారు ఓ పది ఇచ్చారు. నేనూ ఒహ పది కలిపాను. నువ్వు ఎంత ఇస్తావో—ఇప్పుడే చేతిలో డబ్బుండేటప్పుడే ఇచ్చేసేయ్......వాడి సంసారాన్ని నిలబెట్టిన వాళ్ళమౌతాం" అని తన మామూలు ధోరణిలో ఓ పెద్ద ఉపన్యాసం ఇచ్చాడు.

సందిగ్ధావస్థలో పడివున్న విశ్వం, ఏ మాత్రం ఆలోచించేందుకు ఆ శక్తిలేనివాడౌటంచేత, వెంటనే లేచివెళ్ళి జేబులోంచి ఒక ఐదురూపాయల నోటు తీసి హెడ్ క్లర్కు టేబిల్ ముందుంచి వచ్చి యథాస్థానంలో కూలబడ్డాడు. ఆ అయిదు రూపాయలనూ సంతోషంతో పుచ్చుకొని, డ్రాయర్ లో వేస్తూ "వెరీమెనీ థాంక్స్!" అన్నాడు హెడ్ క్లర్కు.

విశ్వం మెదడులో ఎన్ని ఆలోచనలున్నా, ఓపిక లేకండా వుంది. అతను మాత్రం ఎన్ని విషయాలు ఆలోచించగలడూ? ఆ ఆలోచనలు ఒకటి కొకటి క్లేష్ అయితు తునియలు ఐపోవాల్సిందే కానీ విశ్వంమాత్రం వాటినిగురించి ప్రత్యేక శ్రద్ధతో ఆలోచించడు. అతని మనస్తత్వం అది.

"ఏంటోయ్!... తెచ్చుకున్నావా జీతం"అంటూ మళ్ళీ దాపురించాడు పరమానందం. "ఆఁ" అని జేబులోంచి నాలుగు రూపాయలు తీసి అతని చేతిలో పెట్టాడు. "థాంక్స్" అని అందుకొని రసీదురాసిచ్చి "ఇంకా ఏంటోయ్ కుర్చీకి అంటుకొని కూర్చున్నావ్—ఐదు గంటలు దాటిపోతేనూ...ఇహ చాలు రావోయ్పోదాం. ఏది శాశ్వతం" అంటూ విశ్వంచేతులుపట్టి పైకి లేవదీశాడు పరమానందం. విశ్వం డ్రాయరుబీగం వేసి పరమానందాన్ని అనుసరించాడు.

ఇద్దరూ రోడ్డెంబడి నడిచిపోతున్నారు. "కాస్త కాఫీ పుచ్చుకుందాం రావోయ్" అని విశ్వాన్ని ఒక హొటల్ లోకి పిలుచుకొని వెళ్ళాడు పరమానందం. ఇద్దరూ ఒక టేబిల్ ముందు కూర్చున్నారు. రెండు

వైబ్రో
గర్భాశయ రోగనివారిణి
సర్వ గర్భాశయ వ్యాధులను పూర్తిగా పోగొట్టి, సత్సంతానమును కలుగజేయుటలో మా వైబ్రో మిక్కిలి ఘనతవహించినది. అన్ని షాపులలో దొరకును.
రు 2-8-0
KL
కృష్ణా లేబరేటరీ
బెజవాడ


రు 1000 బహుమానం
లెప్పర్ క్యూర్
(రిజిష్టర్డు)

కుష్టు, బొల్లి, సుఖరోగాదులకు
గ్యారంటీ చికిత్స.
అన్ని భాషలలోను కేటలాగు ఉచితం.

లక్ష్మి అండ్ కో
(రిజిష్టర్డు)
H. O. వాల్తేరు, ఆర్. యస్.
బ్రాంచీలు:
2/135 బ్రాడ్వే, మదరాసు.
గాంధినగర్, విజయవాడ.
కటక్, సికింద్రాబాదు,
రాజమండ్రి etc.



నారసింహ లేహ్యము



బంగారు చేర్చబడినది. మేహ, ముదిమి, నిస్సత్తువ, శుక్ల నష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు. 3-4-0 పోస్టేజి 12 అ.
పి. సి. ఏ. & కంపెని. "ఆయుర్వేదసమాజం"
పెరిదేపి- నెల్లూరు జిల్లా.



నపుంసకతైలం

అంగ, నరములు బలహీనత చెంది చిన్నదైన, తిరిగి యథాప్రకారమై పూర్తి సౌఖ్యమనుభవించుటకు 48 ఏండ్లు ప్రఖ్యాతిచెందిన గ్యారంటీమందు. 1 సీసా రూ 10/-. వి పి. రూ 1-0-0.

గర్భనిరోధిని

అనేక వేలమందిచే వాడబడి, నమ్మకంగా గుణంయిచ్చినదని నిర్ధారణ అయినమందు. సంతాన నిరోధమునకు ప్రభుత్వంవారుకూడా ప్రచారముచేయుచున్నారు. శరీరారోగ్యముకు ఏమాత్రం భంగంలేని 48 సంవత్సరములు ప్రఖ్యాతి గలమందు. స్త్రీలు బహిష్టు సమయములో సేవించిన యికమీదట గర్భమురాదు. 1 సీసా రు 10/-లు. వి. పి. ఖర్చు రు 1/- కావలసినవారు రు 1/- ముందుగా పంపేది.

డాక్టర్ రత్నం సన్సు మెడికల్ హాల్,
మలకపేటబిల్డింగ్స్. హైద్రాబాదు (దక్కన్)


# ★ ఒక లోతారీఖు ★

బోండాలు తెప్పించాడు పరమానందం. ఇద్దరూ తింటున్నారు...

"హల్లో! అదేంటి గాలీ, వానా ఒకచోట చేరిందే" అంటూ కామేశం ప్రవేశించి వాళ్ళప్రక్కన ఒక ఖాళీకుర్చీ వుంటే దానిమీద కూలబడ్డాడు. అతనూ రెండుబోండాలు తెప్పించుకున్నాడు. తర్వాత మూడు కాఫీలకు ఆర్డరిచ్చాడు పరమానందం.

"ఈవేళ మన ముగ్గురిలో లక్కీపర్సన్ ఎవరో తేల్చుకోవాలి" అన్నాడు కామేశం.

అతని భావం గ్రహించిన పరమానందం "మన విశ్వమే లేవోయ్!" అన్నాడు.

"ఒహవేళ నువ్వు కాకూడదూ? ఏ పుట్టలో ఏ పాముందో ఎవరికి తెలిసేడ్చింది నా తండ్రీ!" అంటూ జోబీనించి ఒక కాగితం తీసిదాన్ని మూడుముక్కలుగా చింపి ముగ్గురిపేర్లూ ఒక్కొక్క దానిలో రాసి చుట్టచుట్టి బాగా కలిపాడు కామేశం.

"ఆఁ...వీటిలో ఏదో ఒక కాగితాన్ని ఎత్తవోయ్" అని పరమానందం అన్నాడు.

"ఎత్తితే!!" అని తికమకలు పడుతూ ప్రశ్నించాడు విశ్వం.

"ఎవరి పేరుంటుందో? వాళ్ళిచ్చుకోవాలి ఈ బిల్లు డబ్బులు" అంటూ అందుకున్నాడు కామేశం.

"ఊఁ...ఎత్తూ" అంటూ కాఫీత్రాగుతూ—తొందర చేశాడు పరమానందం.

ఒహవేళ తనపేరు రాకపోతే పన్నెండణాలు దక్కుతుందికదా అని ఆశపడి విశ్వం ఒక కాగితం తీశాడు. ఆత్రంతో విప్పిచూశాడు. మెరుపు తీగలా మెరిసింది తన పేరు. క్షణమాత్రం అతని కన్ను చెదిరిపోయింది.

"కాఫీ పుచ్చుకోవోయ్-ఏది శాశ్వతం" అన్నాడు పరమానందం ఆఖుక్కడు కాఫీ నీళ్ళు గొంతులో పోసుకొని, బయటికి వచ్చాడు ఇద్దరు మిత్రులతోనూ. చచ్చినట్లు పన్నెండణాలు చెల్లించి బయటపడ్డాడు విశ్వం.

"వస్తానురోయ్...మా బావమరిది క్లాక్ టవర్ దగ్గర నాకోసం వెయిట్ చేస్తుంటాడు" అని వాళ్ళ జవాబుకు ఎదురుచూడకనే చల్లగా జారుకున్నాడు కామేశం.

"నువ్వటోయ్? ఇంటికేనా?" అడిగాడు పరమానందం.

"ఆఁ...నువ్వో?"

"పిక్చర్ కెళ్ళాదమనుకుంటున్నానోయ్. నువ్వూ వస్తావా?"

"సారీ. ఇంటిదగ్గర బోలెడు పనులున్నాయోయ్. నువు వెళ్లు" అని అతని ప్రత్యుత్తరానికి ఎదురు చూడక మెల్లిగా తప్పించుకున్నాడు విశ్వం.

మెయిన్‌రోడ్ మీద నడిచి వెళ్ళుతున్నాడు విశ్వం. తలలో ఏదో పోటు బయలుదేరింది. కాళ్ళల్లో ఆనికాయలు బాధపెట్టూ నడవనీకుండా చేస్తున్నయ్. బలవంతంగా అడుగుల్లో అడుగులేసుకుంటూ నడిచి వెళ్లుతున్నాడు విశ్వం. మనసులో ఏవేవిటో ఆలోచిస్తున్నాడు-అతని మనసులోని బాధలేవిటో, అతనికే తెలీనప్పుడు నాకెలా తెలిసేడుస్తుందీ—రాసేడిసేటందుకు?

"పంతులుగోరూ!" అని వెనకనించి కేక వినపడ్డది. తృళ్లిపడి వెనుదిరిగి చూశాడు విశ్వం.

"జీతాలు వచ్చేసినాయిటగా" అని అంగడిలో నల్లటి విగ్రహంలా కూర్చొనున్న పేరయ్యశెట్టి, చిట్టాపుస్తకం తెరుస్తూ గొణిగాడు.

"మరేనండీ" అంటూ దగ్గరికొచ్చి "ఎంతయిందండీ" అని అడిగాడు విశ్వం.

"ఈ నెలలో చాలా తక్కువేనండీ... ఇరవైమూడు రూపాయల అణాన్నర" అని పేరయ్యశెట్టి అనగానే, ఇరవైఅయిదు రూపాయలు తీసి అతని చేతిలో పెట్టాడు.

"చిల్లర ఇవ్వమన్నారా—అడ్వాన్సు కింద మీ ఖాతాలో జమరాయనా" అని అడిగాడు పేరయ్యశెట్టి.

"అఖ్ఖర్లేదు...చిల్లర యిచ్చేయండీ" అని చిల్లర పుచ్చుకొని, తన నడక సాగించాడు విశ్వం.

ట్రామ్ టెర్మినస్ దగ్గరకు వచ్చేవరకు కానీ, అతనికి తను ట్రాంలో ఇంటికి వెళ్లాలన్న సంగతి జ్ఞప్తికి రాలేదు. మనీపర్సు తెరిచి ట్రామ్‌పాస్ చూసుకున్నాడు. దాని డ్యూ డేట్ ఈ వేళతో అంతమౌతుంది. మళ్లీ వేరే పేస్ కొంటే కానీ, రేపు ట్రాంలో ఆఫీసుకి రావడానికి వీలు లేదు. అన్ని అవసరాలలో ఇది అతి ముఖ్యం గనక, వెంటనే దగ్గరనేవున్న సీజన్ టికెట్స్ ఆఫీసు కెళ్లి, ఆరున్నర రూపాయలు చెల్లించి కొత్తపేసు తెచ్చుకున్నాడు విశ్వం. దాన్ని మనీపర్సులో పెట్టుకోబోతూ, డబ్బెంత మిగిలిందో చూసుకున్నాడు. నెలరోజులూ గాడిద చాకిరి చేసి సంపాదించిన అరవై రూపాయలూ అర్థగంటలో ఇట్టే కరిగిపోయింది. పదిన్నరణాలు

## ఒకటో తారీఖు

మిగిలివుంది అతన్ని వెక్కిరించేందుకు. ఆ పరిస్థితుల్లో నాకయితే కళ్లు చెమ్మగిల్లేవి కానీ, గుండెనిబ్బరంగల మనిషవడంచేత, విశ్వానికి అలాటిదేమీ కలగలేదు. అతని జీవితంలో ఎన్నో కష్టాలు గడిచాయ్. వాటిలో ఇది ఏమాత్రం. ఇంతకీ రోజూ చచ్చేవాళ్ళకు ఏడ్చేదెవరంటారు.

కాస్సేపట్లో ట్రాం రానే వచ్చింది. మంద లాగా ప్రోగయివున్న జనమంతా ఒకరి నొకరు తోసుకుంటూ జొరబడుతున్నారు ట్రాంలోకి. విశ్వంకూడా వాళ్లను అనుసరించాడు. ఎలాగైతేనేం, ఆ తోకు నూకళ్ళల్లో అతనికి నిలుచుకోటానికైనా దొరికింది.

ట్రాం బయలుదేరింది. పాపడికి బిస్కట్లు కొనుక్కొని పోవాలనిఅనుకుంటున్నాడు విశ్వ.

"టికెట్?" అన్నాడు కండక్టరు— విశ్వానికేసి చూస్తూ.

"పేస్ ఉంది!" అని జవాబిచ్చాడు విశ్వం.

"ఏంగే?" చూపించమని అడిగాడు కండక్టర్.

విశ్వం జోబీలోకి చెయి పోనిస్తే అక్కడేముందీ? ఎప్పుడో ఎవడో కొట్టేశాడు తన పర్సు. లాగు జోబీలన్నీ తడివాడు విశ్వం. అదక్కడ ఉంటేగా అతనికి దొరికేందుకు?

"పోదుం పోదుం...ఇంద్రడామా ఎల్లా నాపా త్రిరికేం...పెరీయ జెంటిల్ మేన్లా ఏరి వందిటాంగో...ఎరంగుదుంగో "అని గర్జించాడా కండక్టర్. విశ్వం వెనకాల ఎవ్వరో నవ్వుకుంటున్నారు. కండక్టర్ కు జరిగిన సంగతేమిటో, ఉన్నదున్నట్లు చెప్పుదామనుకున్నాడు కానీ, ఆ పరిస్థితుల్లో తానేమి చెప్పినా వాళ్లు వినేటట్లు లేనందున సిగ్గుతో తలవంచుకొని ట్రాం దిగేశాడు. ట్రాం బర్రున వెళ్లిపోయింది. బరువెక్కిన హృదయంతో విశ్వం కాలినడకనే ఇంటి మొహం పట్టాడు చచ్చినట్లు.

రెండురోజులు గడిచాక విశ్వం ఆఫీసులో కూర్చొనుంటే "నీకు ఏదో పార్సెల్ వచ్చిందోయ్ విశ్వం!" అంటూ కేకేశాడు పరమానందం...

"నాకా?"అని నమ్మలేక ఆశ్చర్యంతో ప్రశ్నించేడు విశ్వం...

"విశ్వం నువ్వు కాదేమిటి? వేళాకోళం ఆడుతున్నాననుకున్నావా?" అని సీరియస్ గా పరమానందం అనేసరికి, లేచివెళ్లాడు గేట్ దగ్గరికి. పోస్ట్ మేన్ అతనికి ఒక పార్సెల్ ఇచ్చాడు. అదెక్కడ్నించి వచ్చిందో అని ఆత్రంలో త్రిప్పిచూశాడు. "From:—పాంప్యన్... పాండీబజార్" అని వుంది. రసీదు మీద సంతకం పెట్టేసి, ఆ పార్సెల్ లోనికి తెచ్చి తన సీటులో కూర్చొని విప్పాడు. తన కళ్ళను తానే నమ్మలేక పోయాడు విశ్వం. అది మొన్న ట్రాంలో పోగొట్టుకున్న అతని మనీపర్సు. ఒక చిన్న ఉత్తరం క్రింద పడింది. దాని నందుకొని చదివాడు.

దాని తెలుగు పరివర్తనం ఇది...

(25-వ పేజీ చూడండి)

## దేవుడికీ దెయ్యానికీ భేదం లేదు

వేదవాక్యం వేద వాక్యమే-కాని దానిలోనే భేదవాక్యాలు ఉన్నాయి - వేదంలో అనేక ఋక్కులయందు "అసుర" అనే మాటకు దేవతలలో చేరినవాడని అర్థం కనిపిస్తోంది. దేవతలలో ఉత్తముడైన దేవతకు అసురుడు అనే మాట వాడబడి ఉన్నది. ఋగ్వేదంలో 10 మండలంలో 124 ఋక్కులో "వరుణ అసుర" అని చెప్పబడి ఉంది. వరుణ దేవుడు అసురుడని అర్థం-కాని, యీ ఋగ్వేదంలోనే మరికొన్ని ఋక్కులలో దేవతలకు "సురలు" అనే మాట వాడబడింది.

మన పురాణాలలో "అసురులు" అనే మాటను "రాక్షసులు" అనే అర్థంలో ఉపయోగించారు. సురలు అంటే దేవతలు అనిన్నీ, "అసురులు" అంటే "సురలు కానివారు" అనగా "రాక్షసులు" అనిన్నీ అర్థంచేసి, ఆ ప్రకారంగా ఉపయోగించారు. "అసు" అంటే "ప్రాణం" అనే అర్థంగల మూల ధాతువులో నుంచి అసుర శబ్దం పుట్టింది. కాని, యీ వ్యుత్పత్తి అర్థం కాలక్రమేణ పోయింది.

మన వేదాలలోని దేవతలు కొందరు, పారసీ మతస్థులకు ప్రమాణమైన "ఛందో అవస్థా" గ్రంథంలో రాక్షసులుగా చెప్పబడినారు. ఉభయ మతాలకు మధ్య ఏర్పడిన తగాదాల వివాదాలవల్ల కొంత కాలానికి ఈ 'అసురులు','సురులు'అనే మాటలు తారుమారైనాయి-మనుష్యులలో భిన్నమతాలు ఏర్పడి, వారి దేవుళ్లు వీరికి దెయ్యాలు, వీరి దెయ్యాలు వారికి దేవతలు అయినట్లుగా అసుర శబ్దం కూడా వేదాలలో కొంత కాలానికి తలక్రిందులైంది. "దెయ్యం" అనే మాట కూడా "దైవం" అనే మాట యొక్క మరొక రూపం - బ్రహ్మ ముఖంలో నుంచి వచ్చిన వేదం కూడా తికమక పడింది ఈ విషయంలో.

# ధర్మసాక్ష్యం

"పోనీ—ఆ ఇద్దరు స్త్రీలూ ముందుగేట్లో నుంచి దిగిపోయి..."

"అది ఒక్క నాటికి కుదరదు సార్!"

"...చివరిదాకా విను! మళ్లీ వెనక గేట్లోనుంచి ఎక్కటం"

"డ్రైవరూ, కండక్టరూ ఒప్పుకుంటే నాకు ఇష్టమే సార్! ఈపద్ధతి" అన్నాడు నా ప్రక్క ఆసామి.

"అప్పుడే అవలేదు—విను! మరి ఓవర్ లోడ్ సమస్య ఒకటి ఉందిగదా! అందు కని 'ఈ స్టాప్‌లో ఎక్కిన ఇద్దరు ప్యాసెంజర్లు దిగిపోవాలి !"

"నీవు వట్టి పిచ్చివాడు దా సార్! ఎక్కినప్యాసెంజర్లు ఎవళ్లో దిగమంటే ఎవరు దిగుతాడుసార్ ?"

ఇంతలో - డ్రైవరూ, కండక్టరూ దూరంగా పోయి ఏమిమాట్లాడుకుని వచ్చారో ఏమో - డ్రైవరు బస్సు స్టార్టు చేశాడు. 'అమ్మయ్య!' అని బస్సులో ప్రయాణీకులందరూ నిట్టూర్పు విడిచారు. అంతవరకూ తెగ ఉక్కిపోయి ఉన్న ప్రాణాలు బస్సుకదలగానే చల్లని గాలి పోసుకొని కొంచెం తేరుకున్నవి.

నిజానికి - అక్కడితో కథ ముగిసి పోవలసిందే! కాని, ఆ డ్రైవరు పట్టుదలలో భగీరథుడిలాంటివాడు. అంతతో పోనియ్యకుండా బస్సుని మౌంట్ రోడ్‌లో గవర్నమెంట్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసు ఆవరణలోకి పోనిచ్చాడు. అక్కడా మళ్ళీ అరగంట! మళ్ళీ అదే భాగవతం! అక్కడి ఉద్యోగస్థులు వచ్చి ఆమెను దిగమనటం, ఆమె ససేమిరా దిగనని భీష్మించటం. ప్రయాణీకుల ఒత్తిడి ఎక్కువ కావటం మూలాన పాపం - చివరికి డ్రైవరే ఓటమి ఒప్పుకోవలసి వచ్చింది.

మళ్ళీ బస్సు బయల్దేరినతర్వాత - "డబ్బులిచ్చి టిక్కెట్టైనా తీసుకుంటా వమ్మా? అదీలేదా ?" అన్నాడు కండక్టరు వెటకారంగా. అమితకోపంతోను, అతి నిర్లక్ష్యంతోను ఆమె చేతిసంచిలోనుంచి డబ్బులుతీసి తమ రెండు టిక్కెట్లకూ మూడణాలు కండక్టరు చేతిలోకి గిరాటు వేసి, ఆ కన్నెపడుచుతో సహా పి. ఆర్. అండ్ సన్స్ స్టాప్ దగ్గిర దిగి వెళ్లిపోయింది.

'డ్రైవరు వాదనా, లేక ఆ స్త్రీరత్నం వాదనా - రెంటిలో ఏది నిజంగా సక్రమమైనది?' అన్న ధర్మసూక్ష్మం మాత్రం ఆనాటికీ, ఈనాటికీ నాకు తేలనే లేదు.

★



# ఒకటో తారీఖు

(19-వ పేజీ తరువాయి)

విశ్వం గారికి. { మద్రాసు 22.7-52

నమస్కృతులు.

మొన్న ట్రాంలో మీ మనీపర్సు కొట్టివేసింది నేనే. ఆ పర్సును ఇంటికి తెచ్చాక విప్పిచూస్తే అందులోపదిన్నరణా మాత్రమే వుంది. అప్పటికి కానీ మీరు నాకన్నా దరిద్రులన్న సంగతి తెలియలేదు నాకు. తోటి బీదవాని పర్సును దొంగిలించటం నాకు మనస్కరించనందున, ఇందుతో మీ మనీపర్సును పంపిస్తున్నాను. దైవవశాత్తు అందులో మీ విలాసం వున్నందువల్ల పంపించగలిగాను కానీ, లేకపోతే నామనస్సు చివుక్కుమనేది. మీ ట్రాంపాస్ కూడా పంపించాను. చూసుకోండి. ఈవిషయంలో మీాకే మాత్రం శ్రమ కల్గించినా క్షంతవ్యుణ్ణి. దారిలో మీ రెక్కడైనా కనిపిస్తే, దూరం నించి ఒక్క నమస్కారం విసిరివేసి, నా మనస్సుకు శాంతి కల్గించుకుంటాను.

ఇంతే...శెలవు...

ఇట్లు<br>
మీ మిత్రుడు<br>
పాంప్యెక్.


పార్శెల్ మీద స్టాంపులు చూశాడు. సరిగ్గా పదిన్నరణాల స్టాంపులు అంటించబడి ఉన్నాయి. ఆ దొంగ పెద్దమనిషి ఎక్కడసుఖంగా ఉన్నాడో ఏమో కానీ, ఇక్కడ్నించే మనస్ఫూర్తిగా నమస్కరించాడుమన విశ్వం. ★


ఆరోగ్యానికీ, సౌందర్యానికీ

## కాసినో టాల్కం పౌడరు

ఉపయోగించండి.


ఇది బిడ్డలకు చల్లదనము, హాయినిస్తుంది. మనోహరమైన పరిమళము గలది. చర్మ వ్యాధులను నివారిస్తుంది.




చక్కనివ్రాతకు, మన్నికకు

## అశోకా

కలములనే వాడండి



అశోకా పెన్ వర్క్సు తెనాలి



## హిందీ విద్యాబోధిని

తెలుగక్షరములు తెలిసిన ప్రతివారు ఈ గ్రంథసహాయంవల్ల ఒక నెలలోనే హిందీ భాషను నేర్చుకొనవచ్చును. ఉచ్చారణ,అర్థ వివరణములు తెలుగక్షరములతోయీయబడినవి. హిందీ నేర్చుకొనువారికి ఇది చాల సహాయకారి. వెల 1-4-0తపాలాఖర్చు వేరు.

ఈశ్వరి కో,

పోష్టుబాక్సు, 139, మదరాసు-1